లంగర్‌హౌస్‌లో ప్రభుత్వ పాలిటెక్నిక్ లెక్చరర్స్ అసోసియేషన్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

ఉద్యమస్ఫూర్తితో ప్రభుత్వంపై పోరాడుతాం

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు
- ప్రభుత్వ పాలిటెక్నిక్ లెక్చరర్స్ నూతన అసోసియేషన్ ఆవిర్భావం

మెహిదీపట్నం ఫిబ్రవరి 4: రాష్ట్ర ప్రజలకు న్యాయం జరగని రోజు నిద్రాహారాలు మాని తెలంగాణ ఉద్యమస్ఫూర్తితో ప్రభుత్వంతో పోరాడుతామని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. హైదరాబాద్ లంగర్‌హౌస్ రింగ్‌రోడ్‌లోని కిన్నెర గార్డెన్ హోటల్‌లో ఆదివారం తెలంగాణ పాలిటెక్నిక్ లెక్చరర్స్ నూతన అసోసియేషన్ ఆవిర్భావ కార్యక్రమంతోపాటు, కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులరైజ్ చేసినందుకు హరీశ్‌రావుకు కృతజ్ఞత కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సీఎంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని, అయినా ప్రజల్లో అసంతృప్తి ఉండటం బాధాకరమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజల అభ్యున్నతికి విశేష కృషి చేశామని తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాలల లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయడం సంతృప్తినిచ్చిందని అన్నారు. అనంతరం తెలంగాణ పాలిటెక్నిక్ లెక్చరర్ల అసోసియేషన్ నూతన క్యాలెండర్‌ను హరీశ్‌రావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి, అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉమాశంకర్, ప్రధాన కార్యదర్శి అస్మతుల్లా, వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ ఇమాన్యుయెల్‌తోపాటు వివిధ జిల్లాల అధ్యక్షులు నాగరాజ్, రాజేశ్వర్, శ్రీకాంత్, ప్రవీణ్, కృష్ణ, ఎండీ రియాజ్, రాజశేఖర్, మల్లయ్య, దశరథ్‌నాయక్, రాంబాబు, గెజిటెడ్ అధికారుల సంఘం ప్రతినిధులు కనకచంద్రం, రాధిక, మాలతి తదితరులు పాల్గొన్నారు.

టీఈఏ అధ్యక్షురాలిగా నిర్మల

హైదరాబాద్, ఫిబ్రవరి 4 (నమస్తే తెలంగాణ): తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ (టీఈఏ) రాష్ట్ర అధ్యక్షురాలిగా జీ నిర్మల ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు చిలగాని సంపత్‌కుమార్ స్వామి వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేయగా, నూతన అధ్యక్షురాలిగా నిర్మలను ఎన్నుకున్నారు. రాష్ట్ర సెక్రటరీ జనరల్‌గా ఎఫ్ఏ యాకుబ్‌పాషా, కోశాధికారిగా జీ ఆనందం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

సమన్వయంతో ఇంటింటికీ 'భగీరథ' నీరు

నీటి సరఫరాపై జీపీలకు మార్గదర్శకాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 4 (నమస్తే తెలంగాణ): గ్రామీణ ప్రజలకు తాగునీటిని సరఫరా చేయడంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా పంచాయతీ, మిషన్ భగీరథ అధికారులు సమన్వయంతో పనిచేయాలని మిషన్ భగీరథ ఉన్నతాధికారులు సూచించారు. గ్రామాల్లో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ నీటి సరఫరా నిర్వహణపై గ్రామీణ నీటిసరఫరా, మిషన్ భగీరథ అధికారులు రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు మార్గదర్శకాలను జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఆదివారం మిషన్ భగీరథ ఈఎన్సీ కృపాకర్‌రెడ్డి ఉత్తర్వులు ఇచ్చారు. గ్రామం వరకు మిషన్ భగీరథ అధికారులు, గ్రామంలో అంతర్గతంగా ప్రతి ఇంటికీ నల్లా నీటిని అందించే బాధ్యతను గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం అప్పగించింది. మార్గదర్శకాలను గ్రామ పంచాయతీల స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు అమలు చేయాల్సి ఉంటుంది. వారికి అవసరమైన సహాయం, సలహాలు, సూచనలు చేయాల్సిందిగా మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు.

టీచర్ల దొడ్డిదారి బదిలీలను రద్దు చేయాలి

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జంగయ్య, రవి

హైదరాబాద్, ఫిబ్రవరి 4(నమస్తే తెలంగాణ): డిప్యుటేషన్ల పేరిట టీచర్లను దొడ్డిదారిలో చేసిన బదిలీలను వెంటనే రద్దుచేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే జంగయ్య, చావా రవి ఓ సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. పలుకుబడి కలిగిన టీచర్లను డిప్యుటేషన్ల పేరిట జిల్లాలు దాటించడం, బదిలీలు చేయడం సహేతుకం కాదని పేర్కొన్నారు. ఇటీవల విద్యాశాఖలో డిప్యుటేషన్ల పేరిట పలువురు టీచర్లను ప్రభుత్వం బదిలీ చేస్తున్నదని, ఏకంగా జిల్లాలకు జిల్లాలు దాటిస్తున్నదని ఆరోపించారు. అనారోగ్యం, భార్యాభర్తలు వంటి సహేతుక కారణాలతో బదిలీలు చేయాలనుకుంటే విధానపరమైన నిర్ణయం తీసుకొని అవసరమైన ఉపాధ్యాయులందరికీ అవకాశం ఇవ్వాలని కోరారు. నిబంధనలు కాదని అస్మదీయులకు కావాల్సిన స్థానాలు కట్టబెడితే ప్రభుత్వం బద్నాం కావాల్సి ఉంటుందని హెచ్చరించారు. డిప్యుటేషన్లను రద్దు చేసి, ఉపాధ్యాయులందరికీ న్యాయం జరిగేలా సాధారణ, అంతర్ జిల్లా బదిలీలను చేపట్టాలని కోరారు.

ఫైర్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కిశోర్

ప్రధాన కార్యదర్శిగా శ్రీనాథ్

పీ కిశోర్

ఎస్ శ్రీనాథ్

హైదరాబాద్, ఫిబ్రవరి 4 (నమస్తే తెలంగాణ): తెలంగాణ రాష్ట్ర అగ్నిమాపక శాఖ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా మహబూబ్‌నగర్ డీఎఫ్‌వో పీ కిశోర్, ప్రధాన కార్యదర్శిగా మహేశ్వరం ఏడీఎఫ్‌వో ఎస్ శ్రీనాథ్ ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లోని ఎస్వీఎం గ్రాండ్ హోటల్‌లో ఆదివారం జరిగిన కార్యవర్గ ఎన్నికల్లో అన్ని జిల్లాల్లోని ఎస్ఎఫ్‌వో నుంచి డీఎఫ్‌వో స్థాయి అధికారుల వరకూ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మల్టీ జోన్-1 వైస్ ప్రెసిడెంట్‌గా ఎం క్రాంతి కుమర్, జాయింట్ సెక్రటరీలుగా జీ శ్రీనివాస్, పీ నర్సింగరావు, మల్టీ జోన్-2 వైస్ ప్రెసిడెంట్లుగా సందన్న, మహమ్మద్ రఫీ, జాయింట్ సెక్రటరీగా వీ సుభాశ్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎస్ సురేశ్, ట్రెజరర్‌గా వై ప్రభాకర్‌రెడ్డిని ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను ఫైర్ డీజీ వై నాగిరెడ్డి అభినందించారు. అగ్నిమాపకశాఖ సిబ్బంది సంక్షేమానికి కృషి చేయాలని వారిని కోరారు.

గురుకుల సీవోఈ సెట్‌కు 96% హాజరు

ఈ నెల 25న రెండో దశ పరీక్ష

హైదరాబాద్, ఫిబ్రవరి 4 (నమస్తే తెలంగాణ): టీఎస్ డబ్ల్యూఈఆర్ఐ (తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ) సీవోఈ సెట్-2024 మొదటి దశ ప్రవేశ పరీక్షకు 96 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. ఆదివారం రాష్ట్రంలోని 196 కేంద్రాల్లో ఈ పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్షకు 76,963 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 74,204 మంది హాజరయ్యారని టీఎస్‌డబ్ల్యూఈఆర్ఐ సొసైటీ కార్యదర్శి నికోలస్ తెలిపారు. ఈ పరీక్షకు హాజరైన వారి నుంచి మెరిట్ ప్రాతిపదికన 1:5 నిష్పత్తిలో విద్యార్థులను ఎంపిక చేసి వారికి ఈనెల 25న రెండో దశ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. రెండో దశకు ఎంపికైన విద్యార్థుల వివరాలు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతామని తెలిపారు. రెండో దశ పరీక్ష ఫలితాల ఆధారంగా ఇంటర్‌లో ప్రవేశాలు కల్పిస్తామని పేర్కొన్నారు.

శివబాలకృష్ణకు సహకరించిందెవరు?

- ఆదాయానికి మించిన ఆస్తుల కేసు విచారణలో వెల్లడవుతున్న అంశాలు
- భయాందోళనలో ప్రస్తుత ఉద్యోగులు

హైదరాబాద్ సిటీబ్యూరో, ఫిబ్రవరి 4 (నమస్తే తెలంగాణ): హెచ్ఎండీఏ ప్లానింగ్ విభాగం మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణ అక్రమ సంపాదనకు సహకరించిన సహచర అధికారులు, కింది స్థాయి సిబ్బంది ఎవరు? అనేది ఏసీబీ అధికారులు కూపీ లాగుతున్నారు. నాలుగు రోజుల కస్టడీలో కుటుంబసభ్యులతోపాటు బంధుమిత్రుల పాత్రను అధికారులు గుర్తించారు. ఇంకా విచారణకు సమయం ఉండటంతో ప్లానింగ్ విభాగంలో సహకరించిన అధికారులు ఎవరెవరు? అని ప్రశ్నిస్తున్నారు. దీంతో ప్రస్తుతం పని చేస్తున్న అధికారుల్లో భయాందోళన నెలకొన్నది. హెచ్ఎండీఏ పరిధిలో మొత్తం నాలుగు జోన్లు ఉన్నాయి. అందులో మూడు జోన్లకు డైరెక్టర్-1గా శివ బాలకృష్ణ ఉన్నారు. ఇందులో శంకర్‌పల్లి, శంషాబాద్, ఘటకేసర్ ఉండగా, వీటిలోనే పెద్దమొత్తంలో భవన నిర్మాణ, లేఅవుట్ల అనుమతులు ఇచ్చారు. మరో జోన్ అయిన మేడ్చల్ పరిధిలోనూ భారీ బహుళ అంతస్థుల నిర్మాణాల వ్యవహారాలను ఆయన నిర్వర్తించేవారు. హెచ్ఎండీఏలో సింహభాగం భవన నిర్మాణ, లేఅవుట్ల అనుమతులన్నీ ఆయన కనుసన్నల్లోకి జరిగినట్టు తెలుస్తున్నది. 2018 నుంచి 2023 జూలై వరకు మూడు జోన్ల పరిధిలో ప్లానింగ్ ఆఫీసర్స్‌గా పనిచేసిన అధికారులు, వారి కింది స్థాయిలో ఏపీవో, జేపీవో స్థాయి అధికారులు సహకరించడం వల్లే శివబాలకృష్ణ పెద్ద మొత్తంలో ఆస్తులను కూడబెట్టాడనే విషయం ఏసీబీ విచారణలో వెల్లడవుతున్నది. ఆ అధికారులను గుర్తించే పనిలో ఏసీబీ నిమగ్నమైంది. శంషాబాద్ ప్లానింగ్ ఆఫీసర్ (పీవో)గా గతంలో ఏపీవోనే ఇన్‌చార్జిగా నియమించి చాలా పనులు చక్కబెట్టారన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం ఆ అధికారి సెలవులో ఉన్నారని, శివబాలకృష్ణపై ఏసీబీ దాడులు మొదలైనప్పటి నుంచి ఆయన హెచ్ఎండీఏ ఆఫీసుకు రావడం లేదని ఉద్యోగులు చెప్తున్నారు.

అక్రమంగా ఔషధాలు నిల్వ చేస్తే చర్యలు

డీసీఏ డైరెక్టర్ జనరల్ కమలాసన్‌రెడ్డి హెచ్చరిక

హైదరాబాద్, ఫిబ్రవరి 4 (నమస్తే తెలంగాణ): అక్రమంగా ఔషధాలు (మెడిసిన్స్) నిల్వ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డీసీఏ) డైరెక్టర్ జనరల్ కమలాసన్‌రెడ్డి హెచ్చరించారు. వారికి మందులు సరఫరా చేసిన డీలర్లపైనా చర్యలు ఉంటాయని తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గారేపల్లెలో అరవింద్ ఫస్ట్ ఎయిడ్ క్లినిక్‌లో అక్రమంగా నిల్వ చేసిన 59 రకాల ఔషధాలను తాజా సోదాల్లో గుర్తించినట్టు చెప్పారు. ఇందులో అత్యధిక ప్రభావం చూపే యాంటిబయాటిక్స్, టీబీ డ్రగ్స్, ఇతర మందులు ఉన్నాయని, వీటి విలువ రూ.1.02 లక్షలు ఉంటుందని తెలిపారు. అవసరం లేని వ్యక్తులు యాంటిబయాటిక్ డ్రగ్స్ వాడటం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు. ఔషధాలు నిల్వ చేయాలనుకొనేవారు కచ్చితంగా డీసీఏ నుంచి అనుమతి తీసుకోవాలని చెప్పారు.

ఏసీబీకి చిక్కిన ఎస్సై

ఎస్సై సురేశ్

మహ్మదాబాద్, ఫిబ్రవరి 4: కేసు నుంచి తప్పించేందుకు లంచం తీసుకుంటూ ఎస్సై ఏసీబీకి చిక్కాడు. మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం పగిడ్యాల్‌కు చెందిన కృష్ణారెడ్డి కుమారుడిపై ప్రేమ వ్యవహారంలో బాధితురాలు మహ్మదాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నుంచి బయటపడేసేందుకు ఎస్సై సురేశ్ బాధితుల నుంచి రూ.50 వేలు డిమాండ్ చేశాడు. బాధితులు రూ.30 వేలు చెల్లించారు. మిగతా డబ్బుల కోసం బెదిరించగా.. ఏసీబీని ఆశ్రయించారు. ప్లాన్ ప్రకారం.. ఆదివారం సాయంత్రం బాధితులు రూ.20 వేలు ఇస్తామని ఎస్సైకి ఫోన్‌చేయగా తన కంప్యూటర్ ఆపరేటర్ ఇస్మాయిల్‌కు ఇవ్వాలని సూచించాడు. ఆయన్ను సంప్రదిస్తే జిరాక్స్ సెంటర్ యజయాని మూసకు ఇవ్వాలని చెప్పాడు. బాధితులు ఇచ్చిన డబ్బులను జిరాక్స్ సెంటర్ యజమాని ఎస్సైకి ఇచ్చేందుకు వెళ్లగా ఏసీబీ అధికారులు దాడులు చేశారు. ఎస్సైపై కేసు నమోదు చేసి నాంపల్లి ఏసీబీ కోర్టుకు తరలిస్తున్నట్టు ఏసీబీ అధికారులు తెలిపారు.

చిట్‌ఫండ్ మాజీ ఉద్యోగి ఆత్మహత్య

- డబ్బు లివ్వాలని కస్టమర్ల ఒత్తిడి
- మనస్తాపంతో బలవన్మరణం

భాస్కర్‌రెడ్డి (ఫైల్)

సుబేదారి, ఫిబ్రవరి 4: ఓ చిట్‌ఫండ్ మాజీ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదివారం హనుమకొండలో చోటుచేసుకున్నది. సుబేదారి ఎస్సై సుమన్ తెలిపిన వివరాల ప్రకారం.. హనుమకొండ ఎక్సైజ్ కాలనీకి చెందిన నల్లా భాస్కర్‌రెడ్డి (28) కనకదుర్గ చిట్‌ఫండ్ సంస్థలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్‌గా పనిచేశారు. ఈ క్రమంలో చాలామంది నుంచి డిపాజిట్లు సేకరించారు. యాజమాన్యం ఆరు నెలలుగా జీతం ఇవ్వకపోగా, ఉద్యోగం నుంచి తొలగించింది. పైగా డిపాజిట్లు చేసిన వారికి యాజమాన్యం డబ్బులు చెల్లించకపోవడంతో వారి నుంచి ఒత్తిడి పెరిగింది. దీంతో ఇంటి నుంచి బయటకు వచ్చి హరిత హోటల్‌లో రెండు రోజుల క్రితం రూమ్ తీసుకొని ఉంటున్నారు. ఫోన్ స్విచ్ ఆఫ్ కావడంతో కుటుంబ సభ్యులు ఆరా తీశారు. హరిత హోటల్ ముందు అతడి కారును గుర్తుపట్టి, రూమ్ బుకింగ్ వివరాలను సిబ్బంది నడిగి తెలుసుకున్నారు. వారు చెప్పిన గదికి వెళ్లి డోర్ పగులగొట్టి చూడగా ఫ్యాన్‌కు ఉరివేసుకొని విగత జీవిగా వేలాడుతూ కన్పించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై పేర్కొన్నారు. కాగా ఆత్మహత్యకు పాల్పడిన భాస్కర్‌రెడ్డితో తమ కంపెనీకి ఎలాంటి సంబంధం లేదని కనకదుర్గ చిట్‌ఫండ్ ఎండీ తెలిపారు. అతను తమ కంపెనీ డైరెక్టర్ కాదని, ఉద్యోగిగా కొంత కాలం పనిచేసి మానేసినట్టు పేర్కొన్నారు. తమ చిట్‌ఫండ్ కంపెనీపై తప్పుడు ప్రచారం చేయడం సరికాదని ఆయన స్పష్టం చేశారు.

నలుగురు బంగ్లాదేశీయుల అరెస్టు

19 ఏండ్లుగా ఖమ్మంలో అక్రమంగా నివాసం

మామిళ్లగూడెం, ఫిబ్రవరి 4: ఖమ్మం నగరంలో అక్రమంగా నివాసం ఉంటున్న నలుగురు బంగ్లాదేశీయులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 19 ఏండ్ల క్రితం దేశంలోకి అక్రమంగా ప్రవేశించి ఖమ్మం నగరానికి చేరుకొని తప్పుడు సమాచారంతో ఆధార్ కార్డు, పాస్‌పోర్టు, పాన్‌కార్డ్ పొందిన నలుగురు బంగ్లాదేశీయులను ఖమ్మం త్రీటౌన్ పోలీస్ అరెస్ట్ చేశారు. వారిని విచారించగా బంగ్లాదేశ్‌లోని శ్యామ్‌కుర్ యూనియన్ జెనైదా జిల్లా మహేశ్‌పుర్ సబ్ జిల్లా డకాటియాకు చెందిన మహమ్మద్ నూర్‌నబీ అలియాస్ షేక్ నూర్‌నబీ, మహమ్మద్ సాగర్ అలియాస్ బోడ సాగర్, షేక్ జమీర్ అలియాస్ మహమ్మద్ జమీర్, మహమ్మద్ అమినూర్ మండల్‌గా గుర్తించారు. వీరందరూ 19 ఏండ్ల క్రితం బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా బెంగళూరుకు వచ్చారు. అక్కడే సెంట్రింగ్ పని చేసుకుంటూ జీవించారు. కోల్‌కతాకు చెందిన మిత్రుడి ద్వారా ఆరేండ్ల క్రితం ఖమ్మం నగరానికి వచ్చారు. ఇక్కడే సెంట్రింగ్ పని చేసుకుంటూ జీవిస్తున్నారు. మొదటి ముగ్గురు తప్పుడు సమాచారంతో ఆధార్‌కార్డులు పొందారు.

అర్వింద్‌కు ఎంపీ టికెట్ ఇవ్వొద్దు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి మెట్‌పల్లి నాయకుల ఫిర్యాదు

మెట్‌పల్లి, ఫిబ్రవరి 4: నిజామాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి ప్రస్తుత ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు టికెట్ ఇవ్వొద్దని జగిత్యాల జిల్లా మెట్‌పల్లికి చెందిన బీజేపీ నాయకులు ఆదివారం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఐదేండ్లుగా ఆయన కార్యకర్తలు, నాయకులను పట్టించుకోలేదని ఆరోపించారు. రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన వారిలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇల్లెందు కృష్ణమాచారి, మారం పల్లి శ్రీనివాస్, చంద్రశేఖర్‌గౌడ్ ఉన్నారు.

ఎస్డీఆర్ఎఫ్‌కు ఇండియన్ ఫైర్ రెస్క్యూ శిక్షణ

- నీళ్లలో, వరదల్లో పౌరులను కాపాడటంపై తర్ఫీదు
- రాష్ట్రవ్యాప్తంగా 73 మంది సిబ్బందికి ట్రైనింగ్

హైదరాబాద్, ఫిబ్రవరి 4 (నమస్తే తెలంగాణ): నీళ్లలో, వరదల్లో పౌరులను కాపాడటంపై రాష్ట్రానికి చెందిన స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్‌కు చెందిన సిబ్బంది శిక్షణ పొందుతున్నారు. ఇండియన్ ఫైర్ రెస్క్యూ నుంచి నిష్ణాతులైన అధికారులతో హైదరాబాద్‌లోని దుర్గం చెరువులో 16 రోజులు శిక్షణా శిబిరం కొనసాగుతున్నది. కేసీఆర్ ప్రభుత్వంలో తొలిసారిగా 150 మంది సిబ్బందిని అగ్నిమాపకశాఖ నుంచి ఎంపిక చేసి, ఎస్డీఆర్ఎఫ్‌గా ఏర్పాటు చేశారు. వీరిలో కెమికల్ బ్లాస్ట్‌ల నుంచి ప్రజలను కాపాడేందుకు కొందరు, అగ్నిప్రమాదాల వేళ పెద్ద భవనాల్లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు మరికొందరు.. ప్రత్యేకించి వరదలు, వర్షాకాలంలో పౌరులను కాపాడేందుకు కొందరిని ఎంపిక చేసి శిక్షణ ఇస్తున్నారు. దుర్గం చెరువులో 73 మంది సిబ్బందికి రోజూ శిక్షణ ఇప్పిస్తున్నారు. నీళ్లలో ఆక్సిజన్ పెట్టుకొని ఈత కొట్టడం, నీటిలో చిక్కుకున్న వారిని తాళ్ల సాయంతో రక్షించడం, ఇతర బోట్ డ్రిల్స్‌పై ఇండియన్ ఫైర్ రెస్క్యూ సిబ్బంది శిక్షణ ఇస్తున్నారు. వర్షాకాలం నాటికి పూర్తిస్థాయిలో ఎస్డీఆర్ఎఫ్ బృందాన్ని సిద్ధం చేయాలనేది తమ లక్ష్యమని అగ్నిమాపక డీజీ వై నాగిరెడ్డి తెలిపారు. అగ్నిమాపకశాఖ సిద్ధం చేసిన ఈ మూడు దళాల్లో ఒక్కోదాంట్లో 50 మందికి తగ్గకుండా ఉంటారు.

SUPER HIT.నేడే చూడండి

AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 1.35,7.35,10.30PM
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 7.40PM
PVR సెంట్రలిమాల్ - పంజాగుట్ట 1.25,7.40PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.40,10.25PM
PVR నెక్షస్ - కూకట్‌పల్లి 10.35,8.00,11.00PM
PVR గలేరియా - పంజాగుట్ట 2.05,10.50PM
PVR పీవిఆర్ - ఎర్రమంజిల్ 1.40,7.40PM
PVR పీవిఆర్ - మూసారంబాగ్ 1.40,10.25PM
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 5.00PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 1.25,7.40PM
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 1.25,7.40PM
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ 5.00PM
లులు మాల్ - కూకట్‌పల్లి 11.00,8.15PM
CCPL - మల్కాజ్‌గిరి 11.00,8.05PM
డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 2.20,7.40PM
మంత్రామాల్ - అత్తాపూర్ 2.20,10.25PM
సుధ ఎ/సి - శాలిబండ
ఐనాక్స్ - బంజారాహిల్స్ 1.40PM
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 4.30PM
ఎం.పి.మాల్ - కాచిగూడ 4.30PM
సత్యనెక్లెస్ మాల్ - కవాడిగూడ 2.00PM
అశోక ఎ/సి - వై.జంక్షన్ 12.35PM
ఏషియన్ తిరుమల - సూర్యాపేట
శ్రీదేవిమాల్ - హన్మకొండ
అమీర్‌పేట్ 1.25,7.35PM
లక్ష్మీకళ - మూసాపేట 2.30PM
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 5.00PM
మీరజ్ సినిమాస్ - ఐడిఏఎల్ 1.55PM
మీరజ్ సినిమాస్ - చందానగర్ 1.25,7.40PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.00AM
లక్ష్మీసరసింహ - మియాపూర్ 11.00AM
ఎఎంఆర్ ఎ/సి - మౌలాలి
ప్లాటినమ్ - అమీర్‌పేట్ 11.00,7.30PM
ఎంక్యూబ్ - అత్తాపూర్ 4.30,10.25PM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 1.30,7.30,10.25PM
ప్రసాద్ ఎ/సి - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
ఎం.జె.ఆర్ - నారపల్లి 4.30,10.25PM
జిపిఆర్ - కూకట్‌పల్లి 1.30PM
ఏషియన్‌రాథిక - కాప్రా 1.30PM
సినీప్లానెట్ - కొంపల్లి 4.30,10.25PM
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 4.30PM
టివోలి - సికింద్రాబాద్ 1.25,7.40PM
శివగంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
షా కాంప్లెక్స్ ఎ/సి - చింతల్
సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.15,7.20,10.20PM
ప్లాటినమ్ - గచ్చిబౌలి 2.30,10.45PM
జెపి - చందానగర్ 1.35,7.30,10.15PM
వేణుమాల్ ఎ/సి - నిజామాబాద్
గీతా ఉషా ప్రసాద్ - నిజామాబాద్

స్పప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 6.00PM
లక్ష్మీకళ - మూసాపేట 11.15,6.30PM
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 4.15PM
తాట్కూరి - ఇ.సి.ఐ.ఎల్ 11.00AM
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 12.30PM
ఆర్.కె - బంజారాహిల్స్ 2.20PM
సెంట్రలిమాల్ - పంజాగుట్ట 11.00,10.50PM
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.00,7.45PM
నెక్షస్ మాల్ - కూకట్‌పల్లి 4.55,10.40PM
గలేరియా - పంజాగుట్ట 11.25,8.10PM
పీవిఆర్ - ఎర్రమంజిల్ 10.30,4.15PM
పీవిఆర్ - మూసారంబాగ్ 11.00,7.45PM
ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 11.15,8.10PM
ఐకాన్ - హైటెక్ సిటీ 11.00,10.50PM
ATRIUM మాల్ -గచ్చిబౌలి 1.55PM
ఎస్2 - మల్లాపూర్ 11.15,8.10PM
లులు మాల్ - కూకట్‌పల్లి 2.25,7.55PM
CCPL - మల్కాజ్‌గిరి 5.35,11.05PM
డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 11.00,10.30PM
మంత్రామాల్ - అత్తాపూర్ 12.00,5.20PM
సుధ - శాలిబండ 12.00,5.25PM
ఐనాక్స్ - బంజారాహిల్స్ 11.10,8.00PM
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 4.30,10.20PM
ఎం.పి.మాల్ - కాచిగూడ 11.30,7.50PM
టివోలి ఎ/సి - సికింద్రాబాద్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.35PM
లక్ష్మీసరసింహ - మియాపూర్ 1.35PM
సత్యనెక్లెస్ - కవాడిగూడ 11.30,8.00PM
అశోక - వై.జంక్షన్ 2.30,8.15PM
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,8.10PM
మీరజ్ - ఐడిఏఎల్ 11.15,8.10PM
మీరజ్ - చందానగర్ 11.15,8.10PM
ఎఎంఆర్ - మౌలాలి 1.15PM
ప్లాటినమ్ - అమీర్‌పేట్ 4.30PM
ఎంక్యూబ్ - అత్తాపూర్ 1.10PM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30,7.30PM
ఎం.జె.ఆర్ - నారపల్లి 10.45,4.40PM
జిపిఆర్ 70 ఎ/సి - కూకట్‌పల్లి
ఏషియన్‌రాథిక - కాప్రా 11.00AM
ఎఎంబి - గచ్చిబౌలి 10.55,4.25PM
ఎఎఏ - అమీర్‌పేట్ 10.40,4.25PM
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 6.15PM
షా కాంప్లెక్స్ - చింతల్ 6.15PM
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30,7.25PM
ప్లాటినమ్ - గచ్చిబౌలి 2.30PM
జెపి - చందానగర్ 10.55,4.40PM
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
పివిఆర్ ఎస్2 - వరంగల్
ఆదిత్య 70 ఎ/సి - ఖమ్మం
దేవి 70 ఎ/సి - జనగాం
విశ్వరూప - కొత్తగూడెం
పరమేశ్వరి - కొత్తకోట
అలంకార్ - సూర్యాపేట
శ్రీరామ - సుల్తాన్‌బాద్
శ్రీదేవిమాల్ - హన్మకొండ
ముక్త శ్రీనివాస్ - కరీంనగర్
తిరుమల ఎ/సి - కరీంనగర్
రేకా ఉషా ప్రసాద్ - నిజామాబాద్
ప్రతిమా ఎ/సి - కరీంనగర్
వేణుమాల్ - నిజామాబాద్
ఏషియన్ తిరుమల - సూర్యాపేట
అలంకార్ ఎ/సి - సూర్యాపేట
మహేశ్వరి - నారాయణపేట
యస్.ఆర్. శ్రీనివాస - మంథని
సినీమ్యాక్స్ ఎ/సి - జహీరాబాద్
తిరుమల - మహబూబ్‌నగర్
ఎస్వీఆర్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
సినిమాస్ ఎ/సి - ఆర్మూర్
జెమిని ఎ/సి - మంచిర్యాల
మల్టీప్లెక్స్ ఎ/సి - గద్వాల్
మురాజ్ ఎ/సి - రాయచూర్

ఈనెల 9న బ్రహ్మాండమైన